




# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఏప్రిల్ 12, 2026 | సంపుటి : 2 | సంచిక : 181 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


### బెంగాల్లో తృణమూల్‌కు

## ఓటమి భయం

» అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు

» బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

కోల్‌కతా,ఏప్రిల్11:



పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్వ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ,ఏప్రిల్11 :



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

## దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

» ఉత్తరాదిలో ఎంపి సీట్లు పెంచుకునే కుట్ర

» పూలే జయంతి ఉత్సవాల్లో భట్టి



హైదరాబాద్,ఏప్రిల్11

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

### మరోమారు హెచ్చరించిన ట్రంప్

న్యూయార్క్,ఏప్రిల్11 :




ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

## క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

- ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
- కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'
- శిక్షణ్యా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి,ఏప్రిల్11 :



పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు.


మిగతాద్ది 2 లో


## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

» మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం

» బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్,ఏప్రిల్11 :



పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు.


2లో..


## గురుకుల వ్యవస్థ నిర్వీర్యం బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్,ఏప్రిల్11 :



కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు.గురుకులాలపై ఒక్క రోజైనా సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేసిండా అని ప్రశ్నించారు. గురుకులాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని శ్రీనివాస్ మండిపడ్డారు. కేసీఆర్ సృష్టించిన బ్రాండ్‌ను నాశనం చేశారని విమర్శించారు. పేద విద్యార్థులంటే ఎందుకంత ద్వేషమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. గురుకులాలు నాశనం కావడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడానికేనా ఈ కుట్ర అని నిలదీశారు.

### పూలే ఆశయాలకు

## కాంగ్రెస్ తూట్లు

- విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
- అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన




హైదరాబాద్,ఏప్రిల్11 :

ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు.




## గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయండి

- పెండింగ్ పనులు పరిశీలించిన ఎంపి రఘునందన్

సిద్దిపేట,ఏప్రిల్11 :


గజ్వేల్ అభివృద్ధికి ఈ రింగ్ రోడ్డు కీలకమైనదని..నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు.

### పంటకొనుగోళ్లలో

## తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్11 :




పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

## ఐలాపురంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై స్టే లేదు: రంగనాథ్

అమీన్‌పూర్:




సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురంలో హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఐలాపురం భూములపై 1998లో హైకోర్టు స్టేటస్ కో ఉందని, ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ అనే వ్యక్తి ఫాంహౌస్ నిర్మించుకున్నాడని చెప్పారు.

### ఎప్పుడు ఎన్నికలొచ్చినా ..

## అవి కెసిఆర్ ఎన్నికలే

- కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో డబ్బా కొటట్ఇన రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహీంపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్




హైదరాబాద్,ఏప్రిల్11 :

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

మొదటి పేజీ తరువాయి
కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. మహిళలను తక్కువ అంచనా వేస్తున్నారనే అపవాదును దేశానికి తీసుకురావద్దని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.

## పూలే ఆశయాలకు
# కాంగ్రెస్ తూట్లు

మొదటి పేజీ తరువాయి
ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝనాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్యం÷-ర రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

## గురుకుల వ్యవస్థ నిర్వీర్యం
## బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి
గురుకలాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. సమస్యలపై విద్యార్థులు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. గురుకుల విద్యార్థుల మరణాలకు సంతాపం తెలిపిండా అని నిలదీశారు. ముఖ్యమంత్రే కదా విద్యాశాఖ మంత్రి.. మరి గురుకులాలు ఎందుకు సర్వనాశనమయ్యాయని ప్రశ్నించారు. విద్యార్థులంటే ముఖ్యమంత్రికి లెక్కలేదా అని నిలదీశారు. వేల కోట్ల రూపాయలు ఎన్నికల కోసం ఖర్చుపెడుతున్నారని.. ఎక్కడ ఎన్నికలు జరిగిన కోట్లు కుమ్మరిస్తున్నారని అన్నారు.. గురుకులాల కోసం మాత్రం ఒక్క రూపాయిని కేటాయించడం లేదని ధ్వజమెత్తారు.

## క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

మొదటి పేజీ తరువాయి
రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రోగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా .. అవి కెసిఆర్ ఎన్నికలే

మొదటి పేజీ తరువాయి
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిాదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## పెళ్లింట తీవ్ర విషాదం

**- రోడ్డు ప్రమాదంలో పెళ్లి కొడుకు తండ్రి మృతి**

పెళ్లింట విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కుమారుడి తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. రెండ్రోజుల్లో కొడుకు పెళ్లి ఉందనగా.. సరుకుల కోసం వెళ్లిన తండ్రి దుర్గయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అయ్యపల్లి గ్రామం వద్ద అతడి బైక్‌ను లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

## ఈ సారి వర్షాలు తక్కువే

**- జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం**

ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్-సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

**- కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ**
**- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

## నియోజకవర్గానికో మీడియా హౌజ్

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మీడియా హౌస్ నిర్మిస్తామని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి అనేక సమస్యల పరిష్కారానికి దిక్సూచి వంటి వారని మీడియా ప్రతినిధులను కొనియాడారు. ది అసోసియేషన్ ఆఫ్ జర్నలిస్టు అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పళ్ళ సూర్యప్రకాశరావు(బాబ్జి) అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విలేకరులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో సుస్థిర పరిస్థితులకు మీడియా పాత్ర మరింత కీలకమని ఎంపీ గుర్తు చేశారు. మీడియా అక్రెడిటేషన్, రైల్వే పాస్ తదితర సదుపాయాల గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. తన తండ్రి బాలయోగిపై చూపిన అభిమానం, ఆదరణ నాపై కూడా చూపాలని ఈ సందర్భంగా జర్నలిస్టు లను కోరారు. అనంతరం పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేకరులు సమాంతరంగా పనిచేసినప్పుడే సంఘంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవన్నారు.తన నియోజకవర్గంలో కొంత మంది విలేకరులు తనపై బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాలను నిర్భయంగా తెలిపే పత్రికలకు, వాస్తవాలను ఎటువంటి పక్షపాతం లేకుండా ఉన్నది ఉన్నట్లు రాసే జర్నలిస్టులకు సమాజంలో దానంతట అదే గుర్తింపు ఉంటుందని ఎంఎల్ఎ గుర్తు చేశారు. పి.గన్నవరం అక్విడెక్ట్ రిపేర్ల విషయంలో పలు నిందారోపణలు చేస్తూ పలు వార్తలను కొందరు రాయడం తగదన్నారు. అంబాజీపేట ప్రెస్ క్లబ్ భవనానికి మరిన్ని నూతన సదుపాయాలు చేకూర్చే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి చింతా అనురాధ, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరావు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

మొదటి పేజీ తరువాయి
ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి
పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయండి

మొదటి పేజీ తరువాయి
శనివారం గజ్వేల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డును రఘునందన్ రావు పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నర్మెట్టకు వచ్చినప్పుడు అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా చెప్పారని ప్రస్తావించారు. రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. రింగ్ రోడ్డు వ్యవహారంలో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి తానే స్వయంగా వచ్చి పరిశీలించానని తెలిపారు. జిల్లా ఎంపీగా భూమి ఇచ్చే రైతుతో మాట్లాడి ఈ పనులపై చొరవ తీసుకుంటానని అన్నారు. ఒక వేళ రైతు భూమి ఇచ్చే వ్యవహారంలో అంగీకరించని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

## ఐలాపురంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై స్టే లేదు: రంగనాథ్


మొదటి పేజీ తరువాయి
" ఫాంహౌస్ కేంద్రంగా ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డాడు. 2006లో నిర్మించిన ఫాంహౌస్‌ను ఇప్పుడు 40 ఎకరాలకు విస్తరించాడు. 20 ఏళ్లుగా ముఖీమ్ తన అనుచరులతో కలిసి భూదందా చేస్తున్నాడు. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా విక్రయించి రూ.కోట్లు సొమ్ము చేసుకున్నాడు.ముఖీమ్ 100 గజాలకు రూ.10 లక్షల చొప్పున పేదలకు విక్రయించాడు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ భూ అక్రమాలకు పాల్పడ్డాడు. ఐలాపురం అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రా కూల్చివేతలపై తప్పుగా ప్రచారం చేస్తున్నారు" అని రంగనాథ్ అన్నారు. శనివారం భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా కూల్చివేతలు చేపట్టిన సంగతి తెలిసిందే. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి భారీ ఆపరేషన్ నిర్వహించింది. ముఖీమ్ అనే వ్యక్తి అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూల్చివేసింది.

## మహాత్మా జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు ఆదర్శప్రాయం..

సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన సంఘ సంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు సామాజిక ఉద్యమానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. జ్యోతిరావు పూలే భారతీయులంతా ఒకటే అని, సమాజంలో అసమానతలకు రూపు మాపి ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనకు ఆద్యుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. మానవుడికి విద్య జ్ఞాన జ్యోతిలాంటిదని మహాత్మ జ్యోతిరావు పూలే విశ్వసించేవారన్నారు. ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అచారించాల్సిన అవసరం ఉందన్నారు. 19వ శతాబ్ధంలో ఫ్రెంచ్ ఉద్యమంలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిసలు పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు సాదికారత దిశగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కలెక్టర్ అన్నారు. గాంధీజీ కంటే ముందే మహాత్మా అని బిరుదు పొందడం ఆమన దార్శనీకతకు నిదర్శనం అన్నారు.

# స్త్రీ..కుటుంబానికి మూలం, బలం

▪ గజెల్లి రాజేంద్ర ప్రసాద్, సోషల్ అనలిస్ట్




కుటుంబ శ్రేయస్సు, సుఖ సంతోషాలు, పతనం అన్నీ ఇంట్లోని స్త్రీ లక్షణాలపై ఆధారపడి ఉంటాయని ఆచార్య చాణక్యుడు పేర్కొన్నారు. ముఖ్యంగా స్త్రీలో ఈ గుణాలు ఉంటే కుటుంబ భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు.కుటుంబ శ్రేయస్సు, స్థిరత్వం, సభ్యుల ఎదుగుదల లేదా పతనం అన్నీ ఆ కుటుంబంలోని స్త్రీ లక్షణాలపై ఆధారపడి ఉంటాయి. అందుకే మంచి గుణాలను స్త్రీలో పెంపొందించడం చాలా ముఖ్యం అని ఆచార్య చాణక్యుడు చెప్పారు. ముఖ్యంగా కొన్ని లక్షణాలు స్త్రీలో ఉంటే, ఆమె కుటుంబం సుఖశాంతులతో ఉంటుందని తన నీతి శాస్త్రంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఒక స్త్రీలో ఉండవలసిన ప్రధాన లక్షణాలు ఏవో చూద్దాం..

▪ **సహనం**

జీవితం అనేక సవాళ్లను తీసుకువస్తుంది. వాటిని సహనంతో ఎదుర్కొనే గుణం స్త్రీలో ఉండాలి. ఈ లక్షణం కుటుంబంలో శాంతిని, సామరస్యాన్ని నెలకొల్పి, కష్ట సమయాల్లో ధైర్యంగా నిలబడటానికి సహాయపడుతుంది.

▪ **ప్రేమ, ఆప్యాయత**

కుటుంబం ఐక్యంగా, సంతోషంగా ఉండాలంటే స్త్రీలో ప్రేమ, ఆప్యాయత ఉండటం అత్యంత ముఖ్యం. ఆచార్య చాణక్యుని ప్రకారం.. ప్రేమ, ఆప్యాయతలతో నిండిన ఇల్లు స్వర్గంలా ఉంటుంది. ఈ గుణాలు కుటుంబ సభ్యుల మధ్య సానుభూతి, సంతోషాన్ని పెంపొందిస్తాయి.

▪ **వివేకం**

సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే లక్షణం స్త్రీలో ఉండాలని చాణక్యుడు చెప్పారు. చిన్న సమస్యలు పెద్దవిగా మారకుండా వాటిని సమయానికి, వివేకంతో పరిష్కరించాలని సూచించారు. స్త్రీలోని ఈ గుణం కుటుంబాన్ని సక్రమ దిశలో ముందుకు నడిపిస్తుంది.

▪ **బాధ్యత**

కుటుంబంలో స్త్రీ బాధ్యత గల వ్యక్తిగా ఉండడం చాలా ముఖ్యం. ఇంటి నిర్వహణ, పిల్లల పెంపకం, పెద్దల సంరక్షణ వంటి అన్ని బాధ్యతలను సమయానికి నిర్వర్తించడం ద్వారా కుటుంబం సురక్షితంగా ఉంటుంది. బాధ్యతగల స్త్రీ కుటుంబానికి స్థిరత్వం, శ్రేయస్సు తీసుకువస్తుంది.

▪ **సానుకూల ఆలోచన**

స్త్రీ సానుకూల ఆలోచనతో ఉంటే, ఇంటి వాతావరణం కూడా సానుకూలంగా మారుతుంది. ఆత్మవిశ్వాసం ఉన్న స్త్రీ తన కుటుంబాన్ని శ్రద్ధగా, సమర్థవంతంగా చూసుకుంటుంది.

# నార్సింగి గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుపూంటికూర నారాయణ గౌడ్ మాతృమూర్తి యాశోద కన్నుమూత!!

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 11**




మెదక్ జిల్లాపాపన్నపేట మండలం నార్సింగి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంటికూర నారాయణ గౌడ్ తల్లి పూంటికూర యాశోద(60) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు శుక్రవారం రాత్రి 12:15 నింషాలకు తుది శ్వాస విడిచారు.స్వర్గీయ పూంటికూర యాశోద గారికి ఒక్క కుమారుడు పూంటికూర నారాయణ గౌడ్, కుమార్తె సువర్ణ ఉన్నారు. స్వర్గీయ పూంటికూర యాశోద అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం నార్సింగిలో జరిగయని కుమారుడు నారాయణ గౌడ్ తెలిపారు. నారాయణ గౌడ్ మాతృమూర్తి యాశోద మృతి పట్ల మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మాజీఎమ్మెల్యేలు హన్మంతరావు, పట్లోళ్ల శశిధర్ రెడ్డి,బి.ఆర్.ఎస్. మెదక్ నియోజక వర్గ ఇంచార్జీ కంట రెడ్డి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,గొవింద్ నాయక్,నార్సింగి సర్పంచ్ దారబోయిన మల్లేశం, ఉప సర్పంచ్ శ్రీరాం నరేష్ కుమార్, మాజీ సర్పంచ్ లు బోండ్ల ప్రమీల గోపాల్ రెడ్డి, చంద్రయ్య,దర్జి విజయ లక్ష్మి సుధాకర్ తదితరులు సంతాపం తెలిపారు.యాశోద ఆత్మకు శాంతి చేకూరాలని వివిధ పార్టీల నాయకులు, సంతాప ప్రాగడతెలిపారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం.. వొడితల ప్రణవ్

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్, ఏప్రిల్ 11**






ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలు విద్య అందరికీ సమాన హక్కు అని నినదించిన మహనీయులు పూలే దంపతులు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హుజురాబాద్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక జయంతి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, సమాజంలో విద్య ప్రతి ఒక్కరికీ సమాన హక్కు అని, కులాలు, మతాలు అనే తేడాలు లేకుండా విద్య అందరికీ అందాలని నినదించిన మహనీయులు పూలే దంపతులని కొనియాడారు. వారి ఆలోచనలు సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. అలాగే బి.ఆర్. అంబేద్కర్ వంటి మహానుభావులు కూడా పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. రాబోయే తరాలకు ఇటువంటి మహనీయుల సేవలను పరిచయం చేయడంలో ఇలాంటి జయంతి వేడుకలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.హుజురాబాద్ పట్టణంలో మహాత్మా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జయంతి కమిటీ సభ్యులు కోరగా, ఆ విషయంలో తాను సానుకూలంగా స్పందిస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా అభివృద్ధి చెందుతున్నాయని, పూలే ఆశయాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్లు, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, స్థానిక కౌన్సిలర్లు, పూలే జయంతి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం

▪ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



మహత్మ జ్యోతిబాపూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్ అన్నారు. శనివారం పూలే 199వ జయంతిని పురస్కరించుకొని కోర్టులో న్యాయవాదులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత జ్యోతిబాపూలే అని సమాజంలోని అణగారిన వర్గాలకు విద్య అందించడంలో పూలే చేసిన సేవలు అపారమని కొనియాడారు. మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, పొత్తూరి అనిల్ కుమార్, పెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, నక్క దివాకర్, సుంకపాక నవీన్, మారుమొకం అనిల్ కుమార్, వోద్యారపు వేణు కుమార్, గుడిపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె

▪ విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి... లేకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తాం

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 11**



విద్యుత్ సంస్థల్లో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కార్మిక సంఘాలు ప్రభుత్వానికి ఘాటు హెచ్చరిక జారీ చేశాయి. విద్యా అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించడం అన్యాయమని మండిపడ్డారు.

కార్మిక నాయకులు మాట్లాడుతూ, విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. పాత విద్యుత్ బోర్డు సేవా నియమావళిని, ప్రస్తుతం అమలులో ఉన్న నిర్వహణ నియమాలతో కలిపి ఆర్టిసన్లకు వర్తింపజేయాలని స్పష్టం చేశారు.అలాగే విద్యుత్ పంపిణీ సంస్థల్లో పనిచేస్తున్న అన్‌మాన్డ్ వర్కర్లను వెంటనే ఆర్టిసన్ ఉద్యోగాల్లో విలీనం చేయాలని కోరారు. 2016 డిసెంబర్ నాలుగో తేదీకి ముందే అన్ని అర్హతలు కలిగి, ఇప్పటికీ ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ విధానంలో కొనసాగుతున్న కార్మికులను గుర్తించి, వారికి స్థిరమైన ఉద్యోగ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.పీస్ రేట్ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు కూడా పూర్తిగా చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారికి తగిన వేతనాలు వెంటనే అమలు చేయాలని అన్నారు.

ఇక వేతన సవరణ విషయంపై మాట్లాడుతూ, 2026 సంవత్సరానికి సంబంధించిన వేతన సవరణను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరుగుతున్న ధరలు, జీవన వ్యయాలు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యా అర్హతల ఆధారంగా కన్వర్షన్ చేపట్టడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి అదనపు భారం పడదని, ప్రస్తుతం ఉన్న ప్రాథమిక వేతనాల ఆధారంగానే ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు, నిరసనలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి.

# సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహానేత పూలే

▪ వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 1999వ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మహిళా విద్యకు పునాది వేసి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ ఒక వ్యక్తి పూలే అని కొనియాడారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత కిసాన్ సభ 90 ఏళ్ల పోరాట గాథ...

## రైతాంగ హక్కుల కోసం నిరంతర యుద్ధం

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 11**



ఇల్లందకుంట మండలం వంతడుపుల గ్రామంలో శనివారం అఖిల భారత కిసాన్ సభ 90వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడిన తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, కిసాన్ సభ చరిత్రను, రైతాంగ పోరాటాల స్ఫూర్తిని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అఖిల భారత కిసాన్ సభ 90 ఏళ్ల ప్రయాణం అనేది కేవలం ఒక సంస్థ గాధ మాత్రమే కాదని, అది రైతాంగ చైతన్యం, పోరాటం, త్యాగాల సమాహారమని అన్నారు. 1936లో లక్నో నగరంలో చిన్న మొలకగా ప్రారంభమైన ఈ ఉద్యమం, నేడు కోట్లాది మంది రైతుల గొంతుకగా మారిందని పేర్కొన్నారు.భారతదేశంలో వ్యవసాయ రంగం పతనం ప్లాసీ యుద్ధం తర్వాత ప్రారంభమైందని, బ్రిటిష్ పాలకులు దేశీయ పరిశ్రమలను దెబ్బతీసి, రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని వివరించారు. జమీందారీ వ్యవస్థ, అధిక భూమి పన్నులు, కరువులు--- మొత్తం కలసి రైతుల జీవితాలను నాశనం చేశాయని అన్నారు.రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకురావాలనే సంకల్పంతో 1936 ఏప్రిల్ 11న లక్నోలో కిసాన్ సభ ఆవిర్భవించిందని తెలిపారు. ఈ సంస్థకు తొలి అధ్యక్షుడిగా స్వామి సహజానంద సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా ఎన్.జి. రంగా బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు.కిసాన్ సభ పోరాటాలు దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశాయని, ముఖ్యంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. ఈ పోరాటంలో వేలాది మంది రైతులు ప్రాణత్యాగాలు చేసి, భూసంస్కరణలకు మార్గం సుగమం చేశారని పేర్కొన్నారు.రైతుల కోసం భూమి హక్కులు, కనీస మద్దతు ధరలు, అప్పు మాఫీ, జీవన భద్రత కోసం కిసాన్ సభ నిరంతరం పోరాడుతూనే ఉందని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కారుపాకల వెంకటేశ్వర్లు, సప్పి శ్రీనివాస్, ఆరేలి ఓదేలు, సప్పి కొమరయ్య, సప్పి రాజయ్య, సప్పి రాములు, ఆరెల్లి కృష్ణ, మొగిలిపాక కుమారస్వామి, రాజమల్లు, సారయ్య, సప్పి కిరణ్, రాజు, తిరుపతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్‌పై గంజాయి పట్టివేత




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, పూర్తిస్థాయిలో నియంత్రించడం సవాలుగా మారింది. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట గంజాయి, సింథటిక్ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. ఓడిశా నుంచి నగరానికి పెద్ద ఎత్తున గంజాయి తరలింపు జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది. మేడ్చల్ జిల్లా పరిధిలో తరచుగా గంజాయి పట్టివేతలు నమోదవుతున్నాయి. తాజాగా, మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై ఎస్వోటీ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఏప్రిల్ 12, 2026

## పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన జాడి బాల్రెడ్డి

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్**



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని 21వ డివిజన్లో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ కూడలిలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జాడి బాల్రెడ్డి మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం మనందరం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగల రవి, దయ్యాల మల్లేశం, చంద్రగిరి వేణు, లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలివాడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ మొలుగు ప్రణీత

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట**





జమ్మికుంట పట్టణ పరిధిలోని పద్మశాలివాడ 12వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ మొలుగు ప్రణీత సందర్శించారు. కేంద్రంలోని సదుపాయాలు, పిల్లలకు మరియు గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న పోషకాహారాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మొలుగు ప్రణీత మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహారం తల్లులు మరియు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం కీలకమని, చిన్న వయస్సు నుంచే సరైన ఆహారపు అలవాట్లు ఉండటం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ పేదవర్గాల మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కేంద్రంలో పిల్లలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ప్రణీత, అంగన్వాడీ సిబ్బందిని అభినందించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం, విద్యా కార్యకలాపాలు సక్రమంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు క్యాప్స్ పంపిణీ

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 11:**






బ్రాహ్మణపల్లి గ్రామంలోని లంబడి తండాలో 100 రోజుల ఉపాధి హామీ కూలీలను రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ కలుసుకుని వారి పనితీరు, సమస్యలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలతో ముచ్చటిస్తూ వారి కష్టాలను అర్థం చేసుకుని, అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదే సమయంలో కూలీలకు క్యాప్స్ పంపిణీ చేసి, ఎండలో పనిచేస్తున్న వారికి అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్మాకు బయపడేదిలేదు..

**- హక్కులు సాదించేవరకు పోరాడుతాం..**
**- నాలుగవ రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె...**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 11:**



తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ కార్మికులు చేపట్టిన నిరవధికే సమ్మె నాలుగవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బాగంగా పెద్దపెల్లి మండలం రాఘవపూర్ ఎస్సీ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె నాలుగ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు పలు విద్యుత్ కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు తమ మద్దతు ప్రకటించి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్స్ రద్దుచేసి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, అన్ మ్యాన్ కార్మికులను సంస్థలో విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్, పీస్ రేటు కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె విచ్చిన్నానికి ప్రభుత్వం, యాజమాన్యం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని హక్కులు సాదించే వరకు సమస్యలను పరిష్కరించేంత వరకు పూర్తి స్థాయిలో తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఎస్మాలకు,యాజమాన్య బెదిరింపులకు బయపడేది లేదని సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని విద్యుత్ ఆర్టిజన్స్ జెఎసి నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ మల్లోరి కిషన్ రెడ్డి, అన్ మ్యాన్ నాయకులు రమేష్, ఆర్టిజన్లు గోపతి తిరుపతి, కొండి రమేష్, శిరీష్ రఘు, సుమన్, షఫి, సురేష్, ఎల్లయ్య, సురేష్, శ్రీనివాస్, రమేష్, ఆదికొండల్, ఆర్టిజన్లు, స్పాట్ బిల్లర్లు, పీస్ రేట్ కార్మికులు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట భారీ కమిటీ ఏర్పాటు... హిందూ సమ్మేళనానికి ఘన ఏర్పాట్లు...

**కరపత్రం ప్రతినిధి**

తిమ్మాపూర్ ఉప మండల పరిధిలోని అలుగునూరు, మహాత్మ నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల హిందూ బంధువుల సమక్షంలో ఈనెల 18వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ సుభాష్ నగర్ పరిధిలోగల శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణంలో అంగారిక టౌన్షిప్ వద్ద హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేశారు.

ఈ మహాసమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు "శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి" పేరిట విస్తృత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, ఆహ్వాన పత్రికతో పాటు గోడ ప్రతిని శనివారం ఆవిష్కరించారు. గ్రామాల వారీగా ప్రతినిధులను చేర్చుకుంటూ పెద్ద ఎత్తున కమిటీ నిర్మాణం చేపట్టడం విశేషంగా నిలిచింది.

ఉత్సవ సమితి అధ్యక్షులుగా బొంతల కళ్యాణ్ చంద్రను, కార్యదర్శిగా రామగుడు సంపత్ను ఎంపిక చేయగా, ఉపాధ్యక్షులుగా ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్, వంగల అంజిరెడ్డి, తుర్తి సంతోష్, అలువాల మనోజ్, రామిడి మహేందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి, నాంపల్లి సత్యం, కొమ్మెర రామిరెడ్డి నియమితులయ్యారు. కోశాధికారిగా దుర్శెట్టి మురళి, ప్రచార కార్యదర్శిగా కొట్టాల శ్రీనివాస్ బాధ్యతలు






స్వీకరించారు.

అదేవిధంగా ఉప కార్యదర్శులు, కార్యక్రమ సమన్వయకర్తలు, కమిటీ సభ్యులుగా పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, యువకులు, మహిళలు ఎంపిక చేయబడి కమిటీని మరింత బలోపేతం చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎనిమిది గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్లు, పూజారులు భాగస్వామ్యమయ్యారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో హిందూ సమాజం కులాలు, వర్గాలుగా విభజనకు గురికాకుండా ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని స్పష్టం చేశారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు హిందూ సమ్మేళనం వంటి కార్యక్రమాలు కీలకమని అన్నారు.

హిందూ సంస్కృతి, సాంప్రదాయం, సనాతన ధర్మాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, సమాజంలో విలువలు, సంప్రదాయాలు బలపడాలంటే ఇలాంటి వేదికలు మరింత అవసరమని సూచించారు. సమాజంలో అవగాహన పెంచేందుకు పంచ పరివర్తన కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని, అందులో సామాజిక సమరసత, సంస్కృతి పరిరక్షణ, పర్యావరణ రక్షణ, కుటుంబ విలువల పరిరక్షణ, పౌర బాధ్యతలపై చైతన్యం కల్పించాలని సూచించారు.

దేశవ్యాప్తంగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల సందర్భంలో హిందూ సమ్మేళనాలకు విశేష ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఈనెల 18వ తేదీన జరిగే హిందూ సమ్మేళనానికి తిమ్మాపూర్ ఉప మండలంలోని ఎనిమిది గ్రామాల హిందూ బంధువులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## భారతదేశ సామాజిక విప్లవ ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**కరపత్రం ప్రతినిధి భూపాలపల్లి ఏప్రిల్ 11**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం: భారతదేశంలో సామాజిక సమానత్వానికి, విద్యా విస్తరణకు, మహిళా సాధికారతకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీ సీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన జీవిత విశేషాలు, సమాజానికి చేసిన అపార సేవలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ, సమాజంలో విద్యకు, ముఖ్యంగా మహిళల విద్యకు ప్రాధాన్యత ఇచ్చి పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి



రవికుమార్ మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు పూలే అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు బీసీ రిజర్వేషన్లు పూర్తిగా అమలు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కార్యక్రమ నిర్వాహక అధ్యక్షులు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక మార్పుకు నాంది పలికిన ఆధునిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ముదిరాజ్ సమాజానికి చెందిన గొప్ప నాయకుడిగా పూలే సేవలను గుర్తుచేసి, ఆయన 199వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా పూలే గారు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా సమాజంలో అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మహిళలు, శూద్రులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.

పూలే గారు రచించిన "గులాంగిరి" గ్రంథం సామాజిక అసమానతలపై తీవ్రంగా పోరాడిన గొప్ప రచన అని పేర్కొంటూ, జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు తప్పకుండా ఆ గ్రంథాన్ని చదవాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు దొంగల రాజేందర్ యాదవ్, ముత్యాల రవికుమార్ నాయి, గోపరాజు రాజు రజక, పెంట సదన్న యాదవ్, సర్వేశం, చిత్తారి రాజేష్, వంగపండ్ల రాజయ్య యాదవ్, బీసీ జిల్లా యూత్ అధ్యక్షులు మద్దెల విజయ్ గౌడ్, రాజయ్య, పెంజల రమేష్, లక్ష్మయ్య, గీసా సంపత్, వెయ్యిగండ్ల తిరుపతి నాయి, మంద రమేష్, పుల్ల అశోక్, నద్దునూరి రాజ్ కుమార్, పర్లపల్లి వంశీ, చిలుముల కృష్ణ, కొయ్యాడ రమేష్, మందపెల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ జయంతి వేడుకలు సామాజిక చైతన్యాన్ని పెంపొందించేలా, పూలే ఆశయాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు... సమానత్వానికి మార్గదర్శి పూలే ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**కరపత్రం ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడినాయి. పట్టణంలోని పూలే విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ శ్రీలేఖ జితేందర్ ముఖ్యంగా పాల్గొని, మహాత్మా పూలే విగ్రహానికి పూల దండలు వేసి వినమ్రంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీలేఖ జితేందర్, మహాత్మా పూలే కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక సమాజ విప్లవానికి పునాది వేసిన మహనీయుడని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు విద్యను అందించాలనే సంకల్పంతో ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ విద్య అందాలని ఆయన నినదించిన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన మహానుభావుల్లో పూలే దంపతులు ముందువరుసలో ఉంటారని, వారి కృషి వల్లే నేటి సమాజంలో మహిళలు విద్యా రంగంలో, ఉద్యోగ రంగంలో ముందంజలో ఉన్నారని







వివరించారు. బాలికల విద్య కోసం ఆయన ఎదుర్కొన్న కష్టాలు, సామాజిక వ్యతిరేకతలను తట్టుకొని ముందుకు సాగిన తీరును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా హక్కుల కోసం పూలే చేసిన కృషి దేశవ్యాప్తంగా ఒక చైతన్యాన్ని రగిలించిందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం అంటే కేవలం జయంతి జరపడం మాత్రమే కాకుండా, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి కృషి చేయడం అని స్పష్టం చేశారు. ఇప్పటికీ సమాజంలో కొన్ని వర్గాలు వెనుకబడిన పరిస్థితులు కొనసాగుతున్నాయని, అలాంటి వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మాత్రమే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. పూలే చూపిన మార్గంలో నడిస్తేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పూలే ఆశయాలు ప్రతి ఇంటికి చేరేలా చేయాలని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని కోరారు. సమాజంలో విద్యా చైతన్యం పెంపొందించడంలో ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు. పూలే విగ్రహం వద్ద నినాదాలు మార్మోగుతూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

## జ్యోతిరావు పూలే 1999 వ జయంతి ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి ఉత్సవాలనునిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 11**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి యందు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనిఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.




సాంబయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళి అర్పిం చారుఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ ,అంటరానితనం, కుల వ్యవస్థనిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు, వారి విద్య కోసం కృషి చేసిసంఘ సంస్కర్త మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా వారికి మా నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి,విజయ్ మోహన్ రాజు, ఖదీర్ పాషా, చార్లెస్, వెంకట్ రెడ్డి, జయసుధ, అమూల్య, నవనీత, రాధిక ప్రియదర్శిని, రేణుక దేవి, ప్రశాంతిదేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.